## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:75 | గురువారం అక్టోబరు 09 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# ముంబైలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం

» అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం
» రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం



**ముంబై,అక్టోబర్8:**
అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మనల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు.

మిగతాద్ది 2 లో



## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు

# విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు

- సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..అసెంబ్లీ తీర్మానాలపై ఆరా




**హైదరాబాద్,అక్టోబర్8 :**
బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వి తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే.



# స్వదేశీ

## టెక్నాలజీకి ఆదరణ

- జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు
- ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా

**న్యూఢిల్లీ,అక్టోబర్8 :**
దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్దం అవుతున్నారు.

2లో



# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

- హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు
- అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు

**హైదరాబాద్,అక్టోబర్8 :**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

# కల్తీ లిక్కర్ తయారీ, తప్పుడు ప్రచారాలపై ఉక్కుపాదం మోపండి

- నకిలీ మద్యం అనేది రాష్ట్రంలో లేకుండా చేయాలి: అధికారులకు సీఎం స్పష్టీకరణ
- కల్తీ లిక్కర్‌తో ప్రజల ప్రాణాలు హరించే వారిపై కఠిన చర్యలు తప్పవు
- వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలు, రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి
- అన్నమయ్య జిల్లా కల్తీ లిక్కర్ కేసులో 12 మంది నిందితుల అరెస్టు
- ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచన
- రాజకీయ ప్రయోజనం కోసం చేసే ఫేక్ ప్రచారంపై చట్టపరంగా చర్యలు
- మరణాల ఆరోపణలపై పోస్టుమార్టం ద్వారా సైంటిఫిక్‌గా వాస్తవాలు వెల్లడించాలి
- మీడియా, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దు

రాష్ట్రంలో కల్తీ లిక్కర్ తయారీ, అమ్మకాలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని, కల్తీ లిక్కర్‌తో ప్రజల ప్రాణాలను హరించే వారిపై కఠిన చర్యల ద్వారా ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం జరిగిన ఉన్నతాధికారులు, మంత్రుల సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.
15 నెలల్లో పటిష్ట చర్యల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికట్టామని, ఇంతే సమర్ధవంతంగా పనిచేసి రాష్ట్రంలో కల్తీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని చెప్పారు. ఏ ఒక్క చోటా కల్తీ లిక్కర్ తయారీ కేంద్రాలు కానీ, అటువంటి వ్యక్తులు కానీ ఉండకూడదని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మిగతాది 2లో




# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి



- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,అక్టోబర్8 :**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు.

మిగతాది 2లో

# తెలంగాణలో మరో రెండు దగ్గు మందు అమ్మకాలపై నిషేధం



**హైదరాబాద్:**
తెలంగాణలో రెండు దగ్గు మందుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ దగ్గు మందులను నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ రెండు దగ్గు మందులను విక్రయించొద్దని మెడికల్ షాపులకు, ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించిన తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# వరుస లాభాలకు బ్రేక్

## నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు




**న్యూఢిల్లీ,అక్టోబర్8 :**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలతో ముగిసాయి. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు.

# కల్తీ లిక్కర్ తయారీ, తప్పుడు ప్రచారాలపై ఉక్కుపాదం మోపండి

మొదటి పేజీ తరువాయి

**అన్నమయ్య జిల్లా కల్తీ లిక్కర్ వ్యవహారం:**
అన్నమయ్య జిల్లా ములకలచెరువు కేసులో మొత్తం 21 మంది నిందితులుగా గుర్తించామని, ఇప్పటివరకు 12 మందిని అరెస్టు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కేసులో ఎ1 గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్‌రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జనార్ధన్‌రావుకు చెందిన మెస్సర్స్ ఏఎన్ఆర్ బార్, రెస్టారెంట్‌తో పాటు కిరాణా షాప్ వెనుక కల్తీ మద్యం నిల్వలను గుర్తించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో మొత్తం 12 మందిని నిందితులుగా గుర్తించామని, వీరిలో ముగ్గురిని అరెస్టు చేశామని, నలుగురిని పీటీ వారెంట్‌పై తీసుకుని విచారిస్తున్నామని అధికారులు



వివరించారు.

**తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు:**
కల్తీ లిక్కర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... ఈ మొత్తం వ్యవహారంలో పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రం అంతటా నకిలీ మద్యం అని తప్పుడు ప్రచారంతో ప్రజలను భయపెడుతున్నారని, ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక బాటిల్ కల్తీ లిక్కర్ బాటిల్ ఉందని ఫేక్ ప్రచారం చేస్తున్నారని సీఎం అన్నారు. కల్తీ లిక్కర్‌తో ప్రాణాలు పోతున్నాయని ఫేక్ ప్రచారాలు మొదలు పెట్టిన విషయాన్ని మంత్రులు అర్థం చేసుకోవాలని, వైసీపీ నేతల రాజకీయ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని సూచించారు.

**మరణాల ఆరోపణలు, విచారణ:**
కల్తీ లిక్కర్ కారణంగానే అక్కడ చనిపోయారు, ఇక్కడ చనిపోయారు అని ప్రచారం చేస్తున్నారని, ప్రతీ ఆరోపణపైనా విచారణ జరపాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైతే పోస్టుమార్టం వంటి విధానాల ద్వారా మృతికి కారణాలు సైంటిఫిక్‌గా నిర్ధారించి, వాస్తవాలు వెల్లడించాలని ఆదేశించారు. రాజకీయ కుట్రల్లో భాగంగా సహజ మరణాలపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా అయినా, సోషల్ మీడియా అయినా తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దని సీఎం స్పష్టం చేశారు.

**వైసీపీ రాజకీయ కుట్రలు:**
2019లో వివేకా హత్య సమయంలో వైసీపీ ఆడిన డ్రామాలు, శవ రాజకీయాలను మరిచిపోవద్దని మంత్రులకు సీఎం సూచించారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి వైసీపీకి ఏ కారణాలు దొరకడం లేదని, అందుకే తప్పుడు ప్రచారాలతో రాద్ధాంతం చేయాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు.

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

మొదటిపేజీ తరువాయి

స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జోహో రూపొందిన మెసేజింగ్ యాప్ 'అర్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అర్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే 'అర్టై'లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
## విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు

మొదటిపేజీ తరువాయి

అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ
క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు.
శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్నానానికి వాయిదా వేసింది.

# వరుస లాభాలకు బ్రేక్
## నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి

ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4043.76 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# తెలంగాణలో మరో రెండు దగ్గు మందు అమ్మకాలపై నిషేధం

మొదటిపేజీ తరువాయి

కోల్డ్రిఫ్ దగ్గ మందుపై తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) ప్రజలకు ఇప్పటికే కీలక హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. అనుమానిత కోల్డ్రిఫ్ సిరప్ బ్యాచ్ నెంబర్ ఎస్ఆర్ 13 వాడకాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. మధ్యప్రదేశ్, రాజస్తాన్ రాష్ట్రాల్లో దగ్గ మందు తాగిన చిన్నారులు మరణించారని వార్తలు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులోని కంచిపురం జిల్లా సుంగువార్చతిరానికి చెందిన శ్రీసన్ ఫార్మా తయారు చేసిన కోల్డ్రిఫ్ సిరప్ (పారాసెటమాల్, ఫెనిలెఫ్రిన్ హైడ్రోక్లోరైడ్, క్లోర్‌ఫెనిరమైన్ మలేట్ కాంబినేషన్) బ్యాచ్ నెంబర్ ఎస్ఆర్13, మాన్యుఫ్యాక్చరింగ్ తేదీ మే 2025, ఎక్స్పైరీ తేదీ ఏప్రిల్ 2027 విషపూరితమైన డైఇథిలీన్ గ్లైకాల్ (డీఈజీ)తో కలుషితమైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ సిరఫ్‌ను వాడొద్దని డీసీఏ స్పష్టం చేసింది. ఈ బ్యాచ్ నెంబర్ గల సిరప్ ప్రజలు, డీలర్లు, మెడికల్ షాపుల్లో ఉన్నా వెంటనే డ్రగ్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని డీసీఏ కోరింది.

# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

మొదటిపేజీ తరువాయి

మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# ముంబైలో మరో
## అంతర్జాతీయ విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి

రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిని విధ్వసం చేసిన వారి మొసలి కన్నీరు

గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు.కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్లు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# స్వేచ్ఛగా నిస్పాక్షికంగా స్థానిక ఎన్నికలు

● జిల్లా కలెక్టర్ హైమావతి

జన సముద్రం న్యూస్, కోహెడ ,అక్టోబర్ 8: (కోహెడ ప్రసాద్ రావు)

సిద్దిపేట జిల్లాలో స్వేచ్చగా, నిష్పాక్షికంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో స్వేచ్చగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్,




క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్‌ఎచ్‌ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతల అంతమే కేవీపీఎస్ అంతిమ లక్ష్యం

● ఘట్ కేసర్ లో ఘనంగా కేవీపీఎస్ 28వ ఆవిర్భావ వేడుకలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్

ఘాట్ కేసర్:-

వేళ ఏళ్లుగా కొనసాగుతున్న కుల ఆర్థిక సమానతలను అంతం చేయడమే కేవీపీఎస్ లక్ష్యంగా కృషి చేయాలని కెవిపిఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్ సబిత,జిల్లా మాజీ నాయకులు చింతల యాదయ్య అన్నారు. బుధవారం రోజున ఘట్ కేసర్ సీఐటీయూ కార్యాలయం వద్ద కేవీపీఎస్ 28వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు కలిగిన కెవిపిఎస్ పతాకాన్ని కేవీపీఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్ సబిత ఎగురవేశారు. అనంతరం కేవీపీఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్.సబిత,కేవీపీఎస్ మాజీ జిల్లా నాయకులు చింతల యాదయ్య లు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని ప్రత్యేక అసమానతలు కులం రూపంలో ఈ దేశంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని వీటివల్ల దేశం పూర్తిస్థాయిలో వెనుకబడిపోయిందన్నారు. సాటి మనిషిని మనిషిగా చూడని నీచత్వం



ఉందన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా నేటికీ గుడి బడిలో నేటికీ వివక్ష కొనసాగడం దేశ ప్రజల ఐక్యతకు దేశ అభివృద్ధికి విఘాతం కలిగిస్తుందన్నారు. కుల వ్యవస్థను అసమానతలు సమర్థించే పాలకులు అధికారంలో ఉండటం వల్ల రాజ్యమే ఈ అసమానతలకు అండగా నిలబడటం వల్ల వాటిని రూపుమాపడానికి తరతరాలు పడుతుందన్నారు. యువతరం విద్యావంతులు కుల నిర్మూలన లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. కుల వ్యవస్థ మూలాలు భూస్వామ్య మనువాద వ్యవస్థలలో ముడిపడి ఉన్నాయని చెప్పారు. మనువాదమే మన దేశాన్ని శాసిస్తుందని దానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అందరూ ఐక్యంగా ముందుకు సాగితేనే దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం ఆకాశం ఎత్తుకు ఎదుగుతుంటే మరోవైపున సాటి మనిషిని నీచంగా చూడటం అంటే మనువాద ప్రభావం ఏమిటో విధితమవుతుందన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మనువాదం సృష్టించిన అసమానతల్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై 300 రేట్లు దాడులు పెరిగాయన్నారు. గత ఐదేళ్ల కాలంలో 6.34.486 దౌర్జన్యాలు జరిగినట్లు ఎన్సీర్బీ నివేదిక పేర్కొంటుందన్నారు. అందులో సగానికంటే ఎక్కువ బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్ లో 3లక్షల దౌర్జన్యాలు జరిగాయన్నారు. వీటిని అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. దళితులకు దేశ ప్రజలందరికీ గుండెకాయ లాగా నిలుస్తున్న భారత రాజ్యాంగం రద్దుకు కుట్ర జరుగుతోందని చెప్పారు. స్వాతంత్ర ఉద్యమ వెల్లువలో ఏర్పడిన ఈ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. మన రాజ్యాంగం స్థానంలో తిరిగి మనుస్మృతిని ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి కృషి చేస్తుందన్నారు. దీనివల్ల దేశం మళ్లీ మధ్యయుగాల కాలంలోకి ప్రయాణిస్తుందన్నారు. తిరిగి చాతుర్వర్ణ వ్యవస్థ రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ దేశంలో కష్టజీవులు ఐక్యత కోసం కులం మత అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు మరింత విస్తృతంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.భవాని, రజిత, అనూష, మాలిని, కవిత,సత్తమ్మ,సరిత,మాధవి,లక్ష్మి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు చేతిరాత పరీక్షలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 8

బుధవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్( బాలికలు) నందు చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు చేతిరాత పోటీలు నిర్వహించి రాతలో మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 10 మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ శంకర్ నారాయణ డిక్షనరీలను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి శైలజ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా




పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి శైలజ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లు, కంప్యూటర్లు వాడటం వలన కుదిరించి రాయలేకపోతున్నారని, విద్యకు సంబంధించిన వాటి కోసమే వాడాలని సూచిస్తూ, తరచుగా రాస్తూ ఉంటే అందమైన రాత వస్తుందని,, భవిష్యత్తులో ఉద్యోగాల డిస్క్రిప్టివ్ పరీక్షలలో చేతిరాత చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు. అనంతరము పాఠశాల ఉపాధ్యాయ బృందము బహుమతులు పొందిన పి రిషిక, ఎస్ సాత్విక్, ఎస్ నవ్య శ్రీ,, జి అక్షిత, ఏం సహస్రిక, కే సాహిత్య, ఎం వర్షిని, ఎం షైనీ, సుమియా అంజుమ్, వి లక్ష్మీ ప్రసన్న లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్ నరసయ్య, పి రవీందర్, రాజేష్ కుమార్,హిమబిందు భాను ప్రకాష్, జ్యోతి, సుల్తానా, సరస్వతి,సంజీవయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హుజూరాబాద్ కి వినతి పత్రం అందజేసిన తల్లిదండ్రులు

జనసముద్రం న్యూస్ , హుజురాబాద్ అక్టోబర్ 8

హుజూరాబాద్ పరిధిలోని జమ్మికుంటలో వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా తమ పిల్లలకు సంబంధించిన స్కాలర్షిప్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో, విద్యార్థుల విద్య, భోజన సదుపాయాలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పిల్లల తల్లిదండ్రులమైన మేము మా యొక్క పిల్లలను జమ్మికుంట మాస్టర్స్, ఎస్ వి హై స్కూల్ విద్యుదయ హై స్కూల్ మరియు న్యూ మిలీనియం హై స్కూల్ హుజురాబాద్ లోని మాంటెస్సోరి టెట్రా హై



స్కూల్స్ యజమాన్యాలు మా పిల్లలకు సంబంధించిన ఫీజులు ప్రభుత్వం నుండి అందలేదని మా పిల్లలకు సంబంధించిన బుక్స్ గాని భోజనం ఖర్చులు గాని యజమాన్యానికి భారంగా మారిందని పిల్లల భోజనం కోసం అప్పులు చేస్తున్నామని మా వల్ల కావడం లేదని మా పిల్లలని దసరా సెలవులు తర్వాత తీసుకోవడం లేదు పిల్లలను కనీసం స్కూలు ఆవరణలో కూడా రానివ్వడం లేదు అందుకని మేము ప్రభుత్వానికి విన్నవించుకునేది ఏమనగా బెస్ట్ అవైలబుల్ విద్యార్థులకు సంబంధించిన బిల్స్ ని పెండింగ్లో పెట్టకుండా తొందరగా రిలీజ్ చేసి మా షెడ్యూల్డ్ కులాల పిల్లల విద్య భవిష్యత్తును నిలబెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు తొందరగా స్పందించి చర్యలు చేపట్టకుంటే విద్యార్థులతో సహా ధర్నాలు, రాస్తారోకాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జగన్ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి

● విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ వెల్లడి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, అక్టోబర్9,,



వైఎస్ జగన్ కి రోడ్డు మార్గాన మాకవరపాలెం మెడికల్ కాలేజ్ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చారు, విమానాశ్రయం నుండి %చీూణ%, పెందుర్తి, సరిపల్లి మీదుగా జాతీయ రహదారి గుండా, అనకాపల్లి, తాళ్లపాలెం మీదుగా, మాకవరపాలెం కి యెల్లడానికి అనుమతి ఇచ్చారు రూట్ మళ్లింపు, జన సమీకరణ, సభలు సమావేశాలు ర్యాలీలకు అనుమతి లేదు జగన్ మోహన్ రెడ్డి కాన్వాయ్ వాహన శ్రేణి 10 వాహనాలకు అనుమతి ఇచ్చారు,, నిబంధనలు, పాటించడంలో విఫలమైతే వెంటనే అనుమతిని రద్దు చేయడం, సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కేసు నమోదు చేస్తాం అని చెప్పారు ఏదైనా గాయం, ప్రాణనష్టం లేదా ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తికి జరిగే నష్టానికి నిర్వాహకుడు వ్యక్తిగతంగా, పరోక్షంగా బాధ్యత వహించాలి

# బాకీ కార్డుల విడుదల కార్యక్రమం.

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 8



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో బాకీ కార్డులు విడుదల చేశారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ మరియు చొప్పదండి మాజీ ఎంఎల్ఏ సుంకే రవి శంకర్, నాఫ్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మినరసింహారావు ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఈ బాకీ కార్డులు చూపించి నిలదీయండి.

# అంబటి శివరత్నమ్మకు నివాళులర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్



తుర్కపల్లి మండలానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు,సూర్య తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జి,ప్రముఖ వైద్యులు లయన్ అంబటి చెన్న కిష్టయ్య మాతృమూర్తి కీర్తిశేషులు అంబటి శివరత్నమ్మ దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు జర్నలిస్టులు కొండల్,నాగరాజు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీఎస్‌డీ కేఫే ప్రారంభోత్సవం

● కోట.రామస్వామి గారి అల్లుడు కిరణ్ కుమార్ గారి రెస్టారెంట్..

జన సముద్రం న్యూస్ మధిర //ప్రతినిధి గద్దల కళ్యాణ్..




హైదరాబాద్ :-చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి గారు, రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాశ్ గౌడ్ గారు పాల్గొని డీఎస్‌డీ కేఫే ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు. కేఫే యజమానులు అతిథులను సాదరంగా ఆహ్వానించి కేఫే సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కోట.వెంకటరత్నం (సర్వేయర్)కోట. రాకేష్, కోట. ఆశోక్, కోట. దాసు, కోట. నగేష్, కోట. వాసు, గద్దల. రాకేష్, గద్దల. కళ్యాణ్, కటారపు.పుల్లయ్య,గుంటి.దేవరాజ్,తదితరులు పాల్గొన్నారు..

# మధిర వ్యవసాయమార్కెట్ యాడ్ నందు డిజిటల్ సర్వే..

జన సముద్రం న్యూస్ మధిర//ప్రతినిధి గద్దల కళ్యాణ్..



మధిర వ్యవసాయ మార్కెట్ యాడ్ అభివృద్ధిలో భాగంగా గౌరవ భట్టి విక్రమార్క మల్లు గారు ఆదేశానుసారం మధిర మార్కెట్ యార్డ్ నందు ఈరోజు మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే (ట్రోపో గ్రఫీ) నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్,ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా, నాయకులు సూరంశెట్టి నాగభూషణం,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు,పత్తేపురుపు సంగయ్య,ఆవల కిరణ్,షేక్ జానీ భాష,నన్నపనేని రామారావు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల కేంద్రంలో పిఆర్జి ఫంక్షన్ హాల్ లో శివరాజు కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,పంజాల సత్తయ్య,కోర్ని పండు,సిద్దగోని శ్రీకాంత్,దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి బస్టాండ్ ఆవరణలో మూత్రశాల దయనీయ స్థితిః ప్రయాణికుల తీవ్ర ఆవేదన

- వెంటనే శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలి.
- నీటి సరఫరా పునరుద్ధరించాలి.
- పాడైన తలుపులను మరమ్మతు చేయాలి.
- గోడలపై రాతలు, చెత్త తొలగించి పూత పూయాలి.
- శుభ్రతా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి.
- తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

**జనసముద్రం న్యూస్ 08 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ మూత్రశాల (టాయిలెట్) దయనీయ స్థితిలో ఉందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు ఈ బస్టాండ్ ద్వారా ప్రయాణం చేస్తున్నప్పటికీ, వారికి ఉపయోగపడే ప్రాథమిక వసతులు లేకపోవడం బాధాకరమని స్థానికులు చెబుతున్నారు. శుభ్రత లేకపోవడం, మురుగు నీరు పేరుకుపోవడం, చెదుపు వాసన వ్యాప్తి కావడంతో ఆ ప్రాంతం దగ్గరికి వెళ్లడం కూడా కష్టంగా మారింది. పక్కనే టీ దుకాణాలు, చిన్న



వ్యాపారులు ఉన్నందున వారికి కూడా ఈ దుర్వాసనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాడైన తలుపులు %-% నీటి సరఫరా నిలిచిపోవడం: మూత్రశాలలో ఉన్న తలుపులు పాడైపోయి మూసుకోలేని స్థితిలో ఉన్నాయి. లోపల నీటి సరఫరా సరిగా లేకపోవడంతో శుభ్రతకు అవకాశం లేకుండా పోయింది. పైగా కొంతమంది నిర్లక్ష్యంగా గోడలపై అసభ్యకరమైన పదజాలం రాయడం, గోడలపై గుమ్మడించడం వంటి చర్యలతో మరింత దారుణంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళల విభాగం పూర్తిగా పనికిరాని స్థితి మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు కూడా పూర్తిగా పనికిరానివిగా మారాయి. తలుపులు పాడవడం, శుభ్రత లేకపోవడం వలన చాలా మంది మహిళలు బయటికి వెళ్లి ఇబ్బందులు



పడుతున్నారు. "మేము బస్టాండ్‌లో ప్రయాణానికి వస్తే అత్యవసరంగా ఉపయోగించుకునే సౌకర్యం కూడా లేదు. అధికారులు దీన్ని చూడరా?" అని మహిళా ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు ప్రజలు ప్రయాణికులు మాట్లాడుతూ... "ప్రతిరోజూ వందల మంది ఈ బస్టాండ్‌కి వస్తారు. ఇంత పెద్ద ప్రదేశంలో ఉన్న టాయిలెట్ ఇలా ఉండడం సిగ్గుచేటు. మున్సిపల్ అధికారులు కనీసం వారానికి ఒకసారి అయినా శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల పునరావృత విజ్ఞప్తులున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం విచారకరమని పలువురు అభిప్రాయపడ్డారు. బస్టాండ్‌లోని పర్యావరణం పరిశుభ్రంగా ఉండేందుకు క్రమం తప్పకుండా శుభ్రతా పనులు చేయాలని వారు కోరుతున్నారు. ఎల్కతుర్తి ప్రజలు, ప్రయాణికులు కలిసి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ః బస్టాండ్ పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపి, మూత్రశాల సదుపాయాలను పునరుద్ధరించాలని. ప్రజా వసతులు సక్రమంగా ఉండటం ప్రతి పౌరుడి హక్కు అని వారు గుర్తుచేశారు.

# మధిరలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్

- కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సూచనలు
- శిక్షణకు హాజరు కానివారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు



**జన సముద్రం న్యూస్ మధిర //ప్రతినిధి కళ్యాణ్**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ రోజు మధిర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు మండలాలకు (మధిర, ఎర్రుపాలెం %ఱ% బోనకల్) సంబంధించిన ఎంపీటీసీ%-%జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, లాజిస్టికల్ సదుపాయాలపై అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత విభాగాల మధ్య సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రంలో పరిశుభ్రత, విద్యుత్ సదుపాయాలు, పార్కింగ్ వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారులకు సూచనలు తరువాత మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్‌లో జరుగుతున్న ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల తొలి విడత శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. శిక్షణ పొందుతున్న అధికారుల

# మరియధ పూర్వకంగా గ్రంథాలయ చైర్మన్ నీ కలిసిన సోలిపేట ప్రజలు

**జనసముద్రం న్యూస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రదినిధి (అక్టోబర్ 08)**



ఈరోజు గౌరవ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి సోలిపేట గ్రామ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా చందన వెల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 190లో గత ప్రభుత్వము వారి మా యొక్క భూములను తీసుకోవడం జరిగింది దానికిగాను పూర్తి నష్టపరిహారం ఇవ్వలేనందున ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని మా యొక్క గ్రామ రైతులకు వ్యవసాయ భూమి గానీ ఇండ్ల స్థలాలు గానీ ఇచ్చి సోలిపేట గ్రామ రైతులను ఆదుకోవాలని గౌరవ మధుసూదన్ రెడ్డి గారిని కలిసి మా దీన పరిస్థితుల గురించి విన్నవించుకోవడం జరిగింది. దీనికి గౌరవ మధుసూదన్ రెడ్డి గారు ఈ విషయాన్ని గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్తానని కచ్చితంగా సోలిపేట గ్రామం ప్రజలకు రైతులకు సహాయం అందేలా చూస్తానని వెళ్లిన అతి రైతుకు భరోసా కల్పిస్తూ మాట్లాడి పంపించడం జరిగింది దీనికి రైతులందరూ సంతోషం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి గారు తది తరులు పాల్గొనారు.

# గురువారం అన్ని ఆరోగ్య కేంద్రాలలో జాతీయ పొగాకు నియంత్రణ, జాతీయ అంధత్వం దృష్టి లోపం నియంత్రణ పై అవగాహన ర్యాలీలు నిర్వహించాలి...

- డి. ఎం. ఎచ్.ఓ. డా.వాణి శ్రీ

**జన సముద్రం న్యూస్ : అక్టోబర్ 8 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పెద్దపల్లి లో బుధవారం రోజు వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై ప్రజలలో అవగాహన కల్పించుటకు నిర్వహించవలసిన కార్యాచరణ పై దిశా నిర్దేశం చేయుటకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వర్చువల్ గా సమావేశం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ నిర్వహించామని అని అన్నారు. నేషనల్ టోబాకో కంట్రోల్ ప్రోగ్రాం 9-10-2025 నుండి 8-12-2025 వరకు(60 రోజులు) అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అని అన్నారు. అలాగే జాతీయ అంధత్వము దృష్టిలోపము నియంత్రణ కార్యక్రమములో



భాగంగా 9-10-2025 రోజున అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో అవగాహన కార్యక్రమంలు చేపట్టాలి అని అన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం అక్టోబర్ 10న జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ లు ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు. నేషనల్ కంట్రోల్ టోబాకో ప్రోగ్రాం లో భాగంగా రేపటి నుండి 60 రోజులపాటు వివిధ కార్యక్రమాలు అనగా టొబాకో ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డిక్లేర్ చేయడము, పొగాకు రహిత గ్రామములను డిక్లేర్ చేయడం, ఈ రెండు కార్యక్రమంలో డిక్లేర్ చేసే ముందు 60 రోజులు క్యాంపెన్ విధానంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వలనవచ్చే దుష్పరినామాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. రేపు అనగా 9 .10. 2025 రోజున ర్యాలీ నిర్వహించాలి అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్య వంతమై పొగాకు వినియోగం తగ్గించడం, తద్వారా వచ్చే ఆరోగ్య దుష్ప్రభావాలను నివారించుటకు అంధత్వ నివారణకు తోడ్పాటు నందించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్.రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ లు, ఎన్. సి.డీ. జిల్లా కోఆర్డినేటర్ టి. రాజేశం పాల్గొన్నారు.

# 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి

- తహసిల్దార్ కనకయ్య

**జనసముద్రం న్యూస్ ,హుజురాబాద్ అక్టోబర్ 8**



సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజులలోపు తప్పనిసరిగా అందించాలని తహసిల్దార్ కనకయ్య స్పష్టం చేశారు. సమాచారం పొందడం ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సదస్సు జరిగింది. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులు, పౌరులు పాల్గొన్నారు. తహసిల్దార్ కనకయ్య మాట్లాడుతూ... "పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు బాధ్యులవుతారు," అని హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, మేకల నవీన్ కుమార్, స్వప్న, యాల ముత్యంరెడ్డి, అనిల్ కుమార్, మూగల రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తాసిల్దార్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

(టిజిటిఏ )తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ మరియు (టీజీ ఆర్ఎస్ ఏ) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘ నాయకులు ,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బాణాల రామిరెడ్డి గారి నాయకత్వంలో టి జిటిఏ జిల్లా జిల్లా అధ్యక్షులు పి .రవికుమార్ గారి ఆధ్వర్యంలో టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి గార్ల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి గారిని డిఆర్ఓ జయమ్మ గారిని దసరా పండగ శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకముగా కలిసి ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలియజేశారు. రెవిన్యూ అధ్యక్షులు, ఉద్యోగస్తులు అందరూ ఇట్టి విషయంలో సంతోషం వ్యక్తం శ్రీయుత జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు శ్రీ రాధా మేడం మరియు రాష్ట్ర టీ జి ఆర్ఎస్



అధ్యక్షులు శ్రీ బాణాల రామిరెడ్డి తెలంగాణ తహసిల్దార్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పి రవికుమార్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ మరియు జిల్లా టీఆర్ఎస్ ఏ అధ్యక్షులు శ్రీ కె వెంకటరెడ్డి ,సెక్రటరీ పల్లవి గార్లు మరియు ఆర్డీవో కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి ఎస్డిసి జగన్నాథ రావు తహసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి ,లాల్ బహుదూర్ శాస్త్రి ,హరికృష్ణ, వీరబాయి, జ్యోతి ,నాగ దివ్య, అనిత ,గణేష్ ,ఆంజనేయులు, దశరథ ,బ్రహ్మయ్య, జల కుమారి, మరియు రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్ రావు గారు మల్లికార్జున రావు, హరికృష్ణ, లోకేందర్ రెడ్డి రామారావు ,పూర్ణచందర్ ,ఎస్పి రమేష్ ,నరసింహ, డిప్యూటీ తహదారులు కళ్యాణ్, సురేష్ , విజయలక్ష్మి, ,సిరాజ్, ప్రణయ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జాఫర్, ప్రణయ్, సురేష్ ,పరశురాం, సాయి కృష్ణారెడ్డి ,అనుష ,హారిక, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలపై అవాకులు చెవాకులు పేలితే ఖబడ్దార్

- ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్

**వెల్దండ,అక్టోబర్,09(జనసముద్రం న్యూస్)**




లంబాడీలపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ని గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీల మధ్య ఆదివాసుల మధ్య చిచ్చు పెడుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్,సోయం బాబురావు తెల్లం వెంకట్రావ్ లపై రాజ్యాంగ సంస్థలు చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా కోర్టులో వీరికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు కాడు రామ్ నాయక్ పంతుల నాయక్ వెంకట్రాం నాయక్ లక్ష్మణ్ నాయక్ ఝాన్సీ రామ్ నాయక్ నారాయణ నాయక్ శ్రీను నాయక్ జై రామ్ నాయక్ శ్రీను నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి**





ఈరోజు హుజూర్నగర్ పట్టణంలోని ఎంపీడీసీ ఆఫీసులో హుజూర్నగర్ ఆర్డిఓ యందు అన్ని మండలాల తాసిల్దారులు సమక్షంలో అందరికీ వీలైనంత త్వరగా నిజమైన సమాచారం ఇచ్చి కాలాన్ని మరియు ప్రాణాలను కాపాడవలసిందిగా గోవిందపురం హుజూర్నగర్ వాసి రిసం రాములు హుజూర్నగర్ ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇచ్చినారు కనుక అందరికీ అడిగిన సమాచార హక్కు చట్టం ఇచ్చి ఆదుకోవాల్సిందిగా విసం రాములు కోరినారు ప్రార్థించుచున్నారు

# భద్రాచలం ఎమ్మెల్యే చొరవతో స్నాన ఘట్టాల వద్ద భక్తులకు పూజాది కాలు,పిత్రృకార్యాలు చేసుకునే అవకాశం.



**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

గత వారం రోజులుగా పిత్రు ముక్తి క్షేత్రంగా పేరొందిన భద్రాచలం లో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద తమ పితృదేవతలకు ఆత్మశాంతి కోసం వారి చితభస్మాన్ని పుణ్య గోదావరిలో నిమజ్జనం చేద్దామని వచ్చే భక్తు లుమనోవేదన చెందు తున్నారు. తమ తల్లిదండ్రులచితా భస్మానికి తమ సాంప్రదాయం ప్రకారం గోదావరి నదికి సమీపంలో ఉన్న స్నాన ఘట్టాల వద్ద తమ పెద్దల చితాభస్మానికిపూజాదికాలు నిర్వహించి పుణ్య గోదావరిలోనిమజ్జనం చేస్తారు. ఇది ఇలా ఉండగా ఈమధ్య స్నాన ఘట్టాల వద్ద ఒక త్రాగుబోతు వల్ల జరిగిన దుసంఘటన అలుసుగా చూపుతూ భద్రాచలం గ్రామ పంచాయితీ ఈవో గోదావరి నది వద్దకు పిత్రు దేవతల కు తిలోదకాలు, పిండ ప్రదానాలు, అస్తి నిమజ్జనాలు చేసుకోవడానికి దివ్య భద్రాద్రికి వస్తున్న భక్తులనుస్నాన ఘట్టాల పూజా స్థలం వద్దకు వెళ్ళనీయకుండా ఇనుప కంచెలు కట్టించి గత వారం రోజులు పైగా భక్తులను మనోవేదనకు గురి చేయడం జరుగు తోంది. ఈ కారణంగా కరకట్టకు ఇవతల వైపునే భక్తులు పూజాదికాలు నిర్వహించుకునే దుస్థితి ఏర్పడింది. దశాబ్దాలుగా పూజాదికాలు నిర్వహిస్తున్న పురోహితులను కూడా ఇబ్బందులుపెట్టడం జరిగింది. ఈవిషయాలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, బి .సి రిజర్వేషన్ల వివాదాలతో బిజీ బిజీగా ఉన్న ఎమ్మెల్యే వెంకట్రావు గారిని బుధవారం కలిసి న పురోహితుల సంఘం అధ్యక్షులు,పురోహితు లు, గోదావరి బాగా తగ్గిఉన్నప్పటికీ కావాలని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియచేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామపంచాయతీ ఈవోకు ఫోన్ చేసి భక్తులను, పురోహితులను ఇబ్బందులు పెట్టవద్దని ఎప్పుడు జరిగే విధంగానే పూజాదికాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈవో గ్రామపంచాయతీని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు ఆదేశించడంతో నది వద్ద ఈతగాళ్లను పెట్టి గతంలో వలె పూజాదికాలు చేసుకోవ దానికి అవకాశం కల్పిస్తామని ఈవో తెలియజేశారు. ఎలక్షన్లతో బిజీగా ఉన్నా వెంటనే స్పందించి భక్తులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నందుకు స్థానికులు, పురోహితులు, భక్తులు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈదమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి చేపట్టిన భూమిపూజ



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 08: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం వావిల్ కోల్ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలో వడ్డెరుల ఆరాధ్య దైవం ఈదమ్మ తల్లి మాంధాత దేవాలయ పునర్నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు, మాజీ ఎంపిటిసి ఓర్స్ అంజయ్య,బత్తుల శీను,వెంకటయ్య, వెంకటేష్,లక్ష్మీనారాయణ, సత్తయ్య,ఇద్దయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి బండి రమేష్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 9**
కూకట్పల్లి ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏ ఐ సి సి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అద్యక్షులు ,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వారా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు.పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.ఇందుకు నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

# పొన్నం అడ్లూరి మధ్య రెచ్చగొట్టే ప్రకటనలు మానుకోండి బిఆర్ఎస్ బిజెపి కోవాట్లురా పోత్నక్




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
గాంధీభవన్ లో భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పొన్నం ప్రభాకర్ భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ నుండి కలిసికట్టుగా విద్యార్థి దశ రాజకీయాల నుండి నేటి వరకు కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం పోరాటం చేసి మంత్రి స్థాయికి ఎదిగిన దళిత బడుగు బలహీన వర్గాల బిడ్డలు వారి మధ్యన చిచ్చుపెట్టాలని అధికారం కోల్పోయిన అక్కస్సుతో సోషల్ మీడియాను వాడుకుంటూ బిఆర్ఎస్ బిజెపి కోవాట్లు చేస్తున్న ఈ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న కుట్రను దళిత సంఘాలు బలహీన వర్గాల ప్రజలు మైనార్టీ వర్గాలు అయోమయానికి గురి కావొద్దు గాని పొన్నం ప్రభాకర్ గారిని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మన కాంగ్రెస్ పార్టీ పెద్దలే సమన్వయం చేస్తారు అడ్లూరి పొన్నం ల మధ్యన జరుగుతున్న వివాదం నీటి బుడగ లాంటివి సోషల్ మీడియాలో రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందామనుకుంటున్న మూరు?లారా కాంగ్రెస్ పార్టీ నేటి ప్రజాస్వామ్యానికి విలువలు ఇచ్చి ప్రజాపాలనలో కులాలకు మతాలకు వర్గాలకు పార్టీలకు అతీతంగా అంబేద్కర్ గారి బాటలో నడిచే పొన్నం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాళ్లకు అండగా ఉండాలని వారి మధ్యన ఎలాంటి విభేదాలను తావివ్వకుండా దళిత వర్గాలు అందరం కలిసికట్టుగా మన జాతుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం భారతదేశంలో జరుగుతున్నటువంటి మనువాదం పై పోరాటం ప్రజాస్వామ్య పరిరక్షణకు కలిసికట్టుగా ఉందామని పొన్నం మీద గాని అడ్లూరి మీద గాని ఎలాంటి రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేయకుండా వారిద్దరూ అన్నదమ్ముల్లాగా కలిసి ఉంటారు కలిసి ఉండేటట్లు మన పెద్దలు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి నేతృత్వంలో ముఖ్యమంత్రి మీనాక్షి నటరాజ్ సమన్యాయం చేస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలారాజు, కాంగ్రెస్ నాయకులు రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడిగల ప్రదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 9**
కూకట్పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తలు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8**
ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం కేంద్రంలో మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు మధు మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తలు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి,కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాలి కాంగ్రెస్ బాకీ పడ్డ హామీలను "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిద్దాం. ఎన్నికల ముందు హామీలతో మోసం చేసి,అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలు మింగేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి,వేల రోజులు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు! ప్రజల కష్టాలు పట్టించుకోని, అబద్ధాలతో అధికారంలో కూర్చున్న వాళ్లను ఇప్పుడు ప్రజలే నిలదీయాలి ఎన్నికలకు ముందు అమలు కానీ ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా.. వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కాంగ్రెస్ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్పడానికి ఈ "కాంగ్రెస్ బాకీ కార్డు" బ్రహ్మాస్త్రంలా పని చేస్తుంది. ఈ కాంగ్రెస్ బాకీ ప్రజల్లో ఎండగట్టాలి అదేవిధంగా ప్రతి ఆడపడుచుకు తులం బంగారం ఇస్తారని మాయ పాటలు చెప్పారు అదేవిధంగా ప్రతి మహిళకు స్కూటీ వితంతువులకు 4000 పింఛను మహిళ గ్రూపులకు ప్రతి ఆడపడుచుకు 2500 ఇస్తానని ప్రజలను అందరిని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సత్యం కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ షాహిద్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య వెంకటయ్య గౌడ్ బానే శ్రీధర్, మనోహర్ రెడ్డి, వెల్దండ, చరకొండ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అక్టోబర్.08)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
యువతి అదృశ్యమైన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపిన వివరాలు ప్రకారం.యువతి అదృశ్యంపై కేసు నమోదు వివరాలలోకి వెళితే ఫిర్యాదు దారుడైన సాదు రాజేష్ కుమార్ ఎన్ ఎఫ్ సి నగర్ నివాసి తన కుమార్తె రంగ తేజస్వి వయసు 19 సంవత్సరాలు.ఘట్కేసర్ లోని ఒక ప్రైవేట్ కళాశాల నందు చదువుతున్నది.ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి కాలేజీకి బయలుదేరి సాయంత్రం నుండి ఇప్పటివరకు కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో ఎక్కడ వెతికిన లేదని తెలవడంతో ఫిర్యాదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్



**జగిత్యాల అక్టోబర్ 08 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండె సంబంధించి సమస్యలను 2%ఇ% కో ద్వారా పరీక్షించి చికిత్స అవసరం ఉన్న వారిని సిద్దిపేట లోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స అందించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని పేద ప్రజలు ఆపరేషన్లు చేయించుకునెంత స్తోమత ఉండదని అన్నారు.ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్ నెస్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్య సాయి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంకు సమీపంలోని కొండపాకలోని వారి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు,ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకుగాను ఆ సంస్థ నిర్వాహకులను, స్థానిక సాయి స్వాతంత్ర వెల్ నెస్ సెంటర్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో కొండపాక ఆసుపత్రి నిర్వహణ ప్రతినిధి శర్మ,ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా. హేమంత్, డా. శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, పాలెపు భూమేశ్వర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.08)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
యువకుడు అదృశ్యమైన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం. వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు వివరాలలోకి వెళితే ఫిర్యాది దారుడుఅయిన గట్టు మల్లారెడ్డి హయత్ నగర్ నివాసి తన కొడుకు అయిన గట్టు సాత్విక్ రెడ్డి వయసు 21 సంవత్సరాలు అంకుశాపూర్ లోని ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. దసరా సెలవులు ముగిసిన వెంటనే అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం అంకుషాపూర్ లోని హాస్టల్ కు వచ్చి అక్టోబర్ 6వ తేదీన ఉదయం హాస్టల్ నుండి కాలేజీకి వెళ్తున్నట్టుగా వెళ్లి ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడు.హాస్టల్ కి గాని ఇంటికి గాని తిరిగి రాలేదు ఎక్కడ వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు....

# కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విలేకరుల సమావేశం.



కాంగ్రెస్ ప్రభుత్వం తీరు దోచుకోవడం దాచుకోవడం అన్న రీతిగా మారిపోయిందన్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ... రాష్ట్రంలోఎక్కడ చూసిన అవినీతి రాజ్యమేలుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 12 మోసపూరిత హామీలను ఎండగడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష ఇరవై వేల కుటుంబాలకు ప్లకార్డులను పంచుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నాము.. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అవినీతి జరుగుతుంటే నోరు, కళ్ళు మూసుకుని చూస్తున్నారు.. కాంగ్రెస్ట్ పార్టీ అధిష్టానం ఇంత జరుగుతున్నా నిమ్మకునిరెత్తినట్లుగా ఉన్నారు.. 42 శాతం రిజర్వేషన్ కావాలి అంటే ఢిల్లీ లో అఖిల పక్ష నాయకులను తీసుకుని రాష్ట్రపతి ఆమోదించడాని కి ప్రయత్నించాలి. బీసీ లను మోసం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు.గవర్నర్ ఆమోదం లేని జీవో ఆమోదం కాదన్న విషయం కాంగ్రెస్ నాయకులకు అర్థం కాదా.. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి.. 420 హామీలు.. ఆరు గ్యారెంటీలు ,భోగసు పథకాలు.భవిష్యత్ లో కాంగ్రెస్ కి పుట్టగతులు ఉండవని ఇక ఎప్పటికీ అధికారంలోకి రామని విచ్చలవిడిగా దోచుకుంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ ఉమ్మడి పాలమూరు జిల్లాను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పేరుకు జైపాల్ రెడ్డి పేరు పెడతాను అని చెప్పి. ఇప్పటి వరకు ప్రాజెక్టు కు ఒక్క రూపాయి కూడా కేటాయింపులు చేయలేదు ప్రాజెక్టు నుండి తట్టెడు మన్ను కూడా ఎత్తిపోయలేదు మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి చివరి ఆయకట్టు వరకు వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించం .. రేవంత్ రెడ్డి కి దూరం చూపు లేదు.ప్రతిపక్షాల నాయకుల ను తిట్టడం మాత్రం తెలుసు... రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధిని కుంటుపట్టించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానం అవలంబిస్తూ యూరియా కూడా ఇవ్వలేని ప్రభుత్వం కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం. హైదరాబాద్ శ్రీశైలం రోడ్డును ఆరు లైన్ల రోడ్డును చేస్తాను అని హామీ ఇచ్చి ఇప్పటి వరకు చేయలేదు కానీ తన ఊరికి నాలుగు లైన్ల రోడ్డుని ఏర్పాటు చేసుకున్నారు.. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు 48 కిమి ల రోడ్డు కోసం 1200 ఎకరాలు సేకరించి రైతులను దోపిడీ చేసి నిండా ముంచారు. ప్రభుత్వం ఉన్నప్పుడు రోడ్డు పాత అలైన్మెంట్ ని మార్చి మూడు సార్లు అలైన్మెంట్ ను మార్చారు. రోడ్డు అలైన్మెంట్ ను కుటుంబ సభ్యులకు పెద్దల కోసం మార్చారు..

# నూతన కమిటీని అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 9**



శేర్లింగంపల్లి నియోజకవర్గంలోనీ వివేకానంద నగర్ డివిజన్ మరియు కూకట్ పల్లి పార్ట్ - 2 పాపిరెడ్డి నగర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి మరియు బాలు యాదవుల అధ్యక్షతన డివిజన్ లోని మోర్చాల అధ్యక్షులను నియమించిన సందర్భంగా బుధవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మోర్చాల యొక్క నూతన అధ్యక్షులతో వచ్చి మర్యాదపూర్వ కలిశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి మోర్చాల అధ్యక్షులను మరియు కమిటీ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకమని. ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. బిజెపి సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మనందరిదనీ. ప్రతి మోర్చా సభ్యుడు సమాజ సేవను ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తే తప్పక పార్టీ మరింత బలపడుతుంది" అని అన్నారు. అలాగే పార్టీకి శక్తినిచ్చే యువత, మహిళలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి,అక్కినపల్లి సాయి , నర్సింగ్, గోపాల్ రావు,మోర్చాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసి పోరాట యోధుడు, కుంరం భీం వర్ధంతి

**జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం**




అక్టోబర్ 8 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కొమురం భీం వర్ధంతి సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఇంధన్ పల్లి చౌరస్తాలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా - న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి అజ్మీర లాల్ కుమార్ మాట్లాడుతూ .... ఆదివాసీలపై అణిచివేత, పోడు రైతుల గెంటివేత, వారి జీవించే హక్కును నిరాకరించే ఫారెస్ట్, ప్రభుత్వ అధికారుల దౌర్జన్యాలను వెంటనే మానుకోవాలి. పోడూ రైతులకు వెంటనే పట్టాలివ్వాలి. న్యూ డెమోక్రసీ డిమాండ్ గత ప్రభుత్వం దళితులకు ఆదివాసులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని దగా చేసి అధికారం కు వచ్చింది, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అంటూ దగా చేసి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ రైతులకు ఒరిగింది ఏమీ లేదు లేకపోగా, గత ప్రభుత్వం ప్రారంభించిన పోడుపట్టాలు ఆర్వో ఎఫ్ ఆర్ అరకురగా ఇచ్చి చేతులు దులుపుకుంటే ఈ ప్రభుత్వం పోడు రైతులపై గత ప్రభుత్వం కంటే ఇంకా అణిచివేత విధానాలను తీవ్రం చేసింది. ఆదివాసులకు అటవీపై సహజమైన హక్కులు సాంప్రదాయాలు సంస్కృతి ముడిపడి ఉన్నాయి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సహజ హక్కులను హరించడమే కాకుండా ఆటవి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఆటవి చట్టాల్లో మార్పులే కాకుండా అణిచివేత, హత్యలు, గెంటివేతలు కొనసాగిస్తున్నవి. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆదివాసులు, ఆటవిని నమ్ముకొని సాగు చేసుకుంటున్న పోడు రైతులు పోరాటాలు ఆందోళనలు చేస్తున్న ఈ ప్రభుత్వాలకు చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టుగా ఉంది. ఈ వివక్ష, ఈ అనిచవేత విధానాలను ఎదుర్కోవటానికి సంఘటిత ,సమరశీల పోరాటాలే మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భావిస్తున్నది. ఈ పోరు బాటలో నడవాలని తమ హక్కుల సాధన కోసం ఐక్యం కావాలని పిలుపునిస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న పోడు సాగు చేసుకుంటున్న రైతులందరికీ వెంటనే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, శంకర్ సత్యం, మల్లేష్ ,మున్నా, అరుణోదయ జిల్లా నాయకులు రెబ్బెనపల్లి కిష్టయ్య, జిల్లా నాయకులు కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసి నూతన మేనేజింగ్ డైరెక్టర్ తో ఎంప్లాయీస్ యూనియన్ మర్యాద పూర్వక భేటీ

**8 అక్టోబర్ జనసముద్రం న్యూస్ సికింద్రాబాద్**





ఆర్టీసి నూతన మేనేజింగ్ డైరెక్టర్ గా శ్రీ వై.నాగిరెడ్డి, ఐ.పి.ఎస్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ బుధవారం మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించటం జరిగిందని యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్న తెలియజేశారు. సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక మెమోరాండం కూడా ఇవ్వటం జరిగిందని వారు అన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీలో కార్మికులు పడుతున్న ఇబ్బందులు, సంస్థ లాభ నష్టాల గురించి చర్చించటం జరిగిందన్నారు. సంస్థలో సిబ్బంది కొరత ఉన్నందువలన 1753 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్మెంట్ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా సుమారు 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నందున వాటికి కూడా కొత్త మేనేజింగ్ డైరెక్టర్ గారి సారథ్యంలో నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్మెంట్ జరిగే విధంగా చూడాలని కోరామని తెలిపారు. ఇంత పెద్ద సంస్థలో ట్రేడ్ యూనియన్లను అనుమతించకపోవటం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువలన నూతన మేనేజింగ్ డైరెక్టర్

# కాంగ్రెస్ పార్టీ గంగారం ఎంపీటీసీ అభ్యర్థి బరిలో మెంతిని సురేష్ బిఏ బి.ఎడ్ జర్నలిస్టు

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8**



గంగారం మండలం లోని గంగారం గ్రామానికి చెందిన దళిత యువ నాయకుడు మెంతిని సురేష్ గత పదిహేను సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో చురుకైన కార్యకర్తగా పేరు సంపాదించాడు. 2009లో సార్వత్రిక ఎన్నికలలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి ప్రచారానికి వచ్చిన ఉదయం వీరయ్య గారి సమక్షంలో ఉమ్మడి కొత్తగూడా మండల అధ్యక్షులు వద్ద సారయ్య గారి ఆధ్వర్యంలో గంగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిషక వీరస్వామి బూర్క శ్రీరాములు చింత రవి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో పనిచేస్తూ ప్రస్తుత గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గంగారం మండలంలో నిర్వహించే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ 2018లో మంత్రివర్యులు సీతక్క గెలుపుకు ప్రచారంలో పాల్గొని ఇంటింటికి పోస్టర్లు అందించడం వంటి కార్యక్రమాలలో పాల్గొని మంత్రి గెలుపుకు విశేష కృషి చేయడం జరిగింది. మళ్లీ 20 23లో మంత్రివర్యులు డాక్టర్ సీతక్క గెలుపు కోసం ఎంతో శ్రమించి గెలిపించడంలో కార్యకర్తలతో కలిసి పనిచేయడం జరిగింది. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం గ్రామంలో ప్రచారానికి తిరిగి ఇంటింటికి డోర్ పోస్టర్లు అంటించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో శ్రమించి పనిచేస్తున్న దళితుడైన నాకు స్థానిక సంస్థల ఎన్నికలలో గంగారం ఎంపీటీసీ సీటు రాకరాక ఇన్ని సంవత్సరాలకు జనరల్ రావడం జరిగింది. సామాజిక సమీకరణ భాగంగా నైనా నాకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకొని గంగారం ఎంపీటీసీ సీటును కేటాయించాలని మంత్రివర్యులు డాక్టర్ సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి గంగారం గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యాన్ని అందించాలని వేడుకుంటున్నాను. ఇట్టి గంగారం ఎంపీటీసీ సీటును దళితుడైన నాకు కేటాయించాలని కోరుతూ త్వరలో మంత్రివర్యులు డాక్టర్ సీతక్కను కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలుపుతున్నాను

# ఆహ్లాదకర వాతావరణానికి అంకురార్పణం , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా నూతన పార్క్ ప్రారంభోత్సవం.

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 9**



కుత్బుల్లాపూర్ పరిధిలో ఎస్ఎన్డీపీ పనులతో ముంపు తీవ్రతను తొలగించి ఆహ్లాదకర పార్క్ ను ఏర్పాటుచేయడం సంతోషంగా ఉంది: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బుధవారం రోజున జీడిమెట్ల 132 డివిజన్ గోదావరి హోమ్స్ లో 12.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన కాలనీ పార్క్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గోదావరి హోమ్స్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో కూడా గోదావరి హోమ్స్ ను అన్నీ విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ నరసింహ, డీఈ పాపమ్మ, టిపీవో మధు, వాటర్ వర్క్స్ మేనేజర్ శివ ప్రసాద్, గోదావరి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, అరుణా రెడ్డి, శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షలలో కూడా అధిక దిగుబడినిచ్చే పత్తి వంగడం నూజివీడు ఆద్య.

● సీనియర్ ఆర్.ఎమ్. శ్రీకాంత్ రెడ్డి.

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:**






మంచిర్యాల:అక్టోబర్ 08: అధిక వర్షాలలో కూడా రైతులకి అధిగా దిగుబడినిచ్చే మేలైన పత్తి వంగడం నూజివీడు సీడ్స్ వారి ఆద్య పత్తి వంగడం అని సీనియర్ రీజనల్ మ్యానేజర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూర్ మండల కేంద్రంలోని బీమారం లోని రైతు సాయిలు (నూజివీడు సుబిజ్ కిసాన్) వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ఆద్య 1134 అనే రకం పత్తి పంట పై రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు రైతుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు ఆద్య 1134 రకం పత్తి పంటను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కంపెనీ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... నూజివీడు కంపెనీ ఆద్య పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది. తక్కువ పంట కాలం ఉండడంతో గులాబి రంగు పురుగు ఉధృతి నుండి తప్పించుకుని, తొందరగా పత్తి కోతకు వచ్చి రెండో పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా అధిక దిగుబడిని కూడా ఇస్తుంది అని తెలిపారు. వేసంగి పంటలో అధిక దిగుబడి నిచ్చే నూజివీడు సీడ్స్ వారి సింధు, పుష్కల్ వరి విత్తనాలు కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించారు. నూజివీడు సీడ్స్ కంపెనీ రైతులకు లాభం చేకూర్చే విధంగా కొత్త వంగడాలను తయారు చేయడంలో ముందుంటుందని తెలిపారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు సుమారుగా ఐదు గ్రామాల రైతులు, డిస్ట్రిబ్యూటర్లు డీలర్లు రమేష్,నూజివీడు సీడ్స్ సిబ్బంది రాజాబాబు, రాజేష్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అక్టోబర్.08) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**



అతివేగంతో వస్తున్న వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ లోని హెచ్పిసిఎల్ వద్ద చోటు చేసుకుంది.బుధవారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.బుధవారం మధ్యాహ్నం సుమారు 01:10 నిమిషాల ప్రాంతంలో,చంద్రకంటి శంకర్ 45 సం.లు తన టూ-వీలర్ వాహనంపై హోకల్ నుండి బొక్కానిగూడ వైపు వస్తున్నారు.ఆయన హెచ్పీసీఎల్ గేటు ముందుకు రాగానే,ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక టాటా ఇంట్రా వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో శంకర్ వాహనం నుండి కిందపడిపోయి గాయాలు తగలడంతో వెంటనే చుట్టుపక్కల వారు గమనించి ఆయనను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ శంకర్‌ను పరీక్షించి,అప్పటికే ఆయన మరణించినట్లు నిర్ధారించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.టాటా ఇంట్రా వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం,అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,అక్టోబర్ 09.2025

# ఉడా పార్కుల్లో తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

- ఇఎస్ఐ, పిఎఫ్, రిట్మైర్మెంట్ సౌకర్యాలు అమలు చేయాలి
- వీఎంఆర్డీఏ వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) డిమాండ్

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,,అక్టోబర్9,**
విఎంఆర్డిఏపరిధికైలాస్‌గిరి,ఉడాపార్కు,సెంట్రల్‌పార్కు తదితర పార్కుల్లో గార్డెన్ కార్మికులుగా పనిచేస్తున్న 18మంది కార్మికులను ఉడా యాజమాన్యం అక్రమంగా తొలగించడాన్ని ఉడా వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, ఇఎస్ఐ, పిఎఫ్, రిట్మైర్మెంట్ సౌకర్యాలు అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేసారు.
బుధవారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ఉడా వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.కృష్ణారావు మాట్లాడుతూ ఉడా పరిధిలో 7సొసైటీల్లో సుమారు 250 మంది గార్డెన్ పనిచేస్తున్నారన్నారు. వీరెవరికీ కనీసం గుర్తింపు కార్డులు కానీ, ఇఎస్ఐ, పిఎఫ్, శెలవులతో కూడిన వారంతపు, లేబర్ హాలీడేస్, రిట్మైర్మెంట్ సౌకర్యాలు ఏవీ అమలు కాకపోవడం సిగ్గుచేటన్నారు. విశాఖపట్నం పర్యాటక కేంద్రం. ఉడా పరిధిలో నడుస్తున్న వివిధ పార్కులకు పర్యాటకుల సందడి



ఎక్కువగా ఉంటుంది. విఎంఆర్డిఏకు ఆదాయం తెచ్చి పెట్టడంతో పాటు పర్యాటకంగా మంచి గుర్తింపుఉందంటేఅది కార్మికుల కష్టార్జితమేనన్నారు. ఉడాలో 600రూ?లు జీతం నుండి గత 35సం?లకు పైగా పనిచేస్తున్న కార్మికులను 60సం?లు నిండిన కారణంగా 11మందిని తొలగించారు. మరో 7గురు కార్మికులు శెలవులు పెట్టారని నెపంతో తొలగించారు. ఇది దుర్మార్గపు చర్య. వాస్తవంగా ఉడాలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించడం వలన వీరిని తొలగించారు. వీరిని తొలగించాక కొంతమంది సిబ్బంది అధికారులతో కుమ్మక్కై అక్రమ పద్ధతిలో ఎలా మనుషులను వేసుకుంటారని ప్రశ్నించారు. సమస్య పరిష్కారం చేయాల్సిన విఎంఆర్డిఏ కమీషనర్, ఛైర్మెన్లు తప్పుడు సమాచారం ఆధారంగా వీరిని విధుల్లోకి తీసుకోమని, నష్టపరిహారం ఏమీ ఇవ్వమని చెప్పడం, నిర్థారణకు రావడం విడ్డూరంగా ఉంది. సొసైటీలలో కార్మికులను తొలగించాలన్నా, వేసుకోవాలన్నా సొసైటీలకు హక్కులుంటాయి. కానీ ఆ హక్కులను తుంగలోతొక్కి వీరే ఆ చర్యలు చేపట్టడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. పైగా వీరిని విధుల్లోకి తీసుకోవాలని డిఎఫ్ఓ అధికారితో మాట్లాడితే కార్మికుల వ్యక్తిగత విషయాలను లేవనెత్తడం సరైందికాదు. తొలగించిన కార్మికుల తక్షణమే విధుల్లోకితీసుకోవాలని లేని పక్షంలో పోరాడుతామని హెచ్చరించారు.
సిఐటియుమద్దిలపాలెంజోన్‌కార్యదర్శి పి.వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులకే ఉద్యోగ భద్రత లేకుండా చేస్తే ప్రైవేట్, కాంట్రాక్ట్ సంస్థల్లో ఎలా భద్రత ఉంటుందని ప్రశ్నించారు. కార్మికులు తప్పుచేసారని ఉపాధినే తొలగించి శిక్షలు వేయడం సరైందికాదు. చట్టప్రకారం తొలగించే ముందు నోటీస్ ఇవ్వాలి. తప్పులు చేసే వారిని తొలగిస్తే వారికి నోటీసు ఇచ్చి ఎంక్వయిరీ చేయాలి. అలాగే ఆ సొసైటీకి దృష్టికి తీసుకువెళ్ళాలి. పద్ధతి ప్రకారం చేయకుండా దురద్దేశంతో చేయడం చట్టరీత్యానేరం. ప్రధాన యజమానిగా కార్మికులకు అన్ని హక్కులు కల్పించే చర్యలు కమీషనర్ ఎందుకు చేయటం లేదు? ఒక అధికారిని కలిసే హక్కు రాజ్యాంగం కల్పించినప్పటికీ తొలగింపుకు కారణమైన కార్మికులను, యూనియన్ నాయకులను కమీషనర్‌ఎందుకుకలవనీయకుండా,చర్చలుచేయకుండా దాటవేయడం అత్యంత దుర్మార్గం. తక్షణమే కమీషనర్ చర్చలు జరిపి తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేసారు.

# బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఇంటిపై దాడిని ఖండిస్తూ అఖిలపక్షం తీర్మానం.








**జనసముద్రంన్యూస్,అక్టోబర్ తేది 8**
అల్లూరిజిల్లా, చింతూరు నిన్న వి ఆర్ పురం మండలం బిజెపి అధ్యక్షులు శ్రీ ముత్యాల రాంబాబు మరియు వారి కుటుంబం స్థానిక మండల నాయకులు ఉయిక రత్తయ్యలపై సిపిఎం చెందిన సుమారు 30 మంది దౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేశించి తీవ్ర పదజాలంతో దూషించి మిమ్మల్ని కొట్టి చంపి బండ్లకు కట్టి లాఖేల్తం అంటూ తీవ్రమైనటువంటి వేధింపులకు గురిచేసిన పులి సంతోష్, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, కమ్మచిచ్చు సత్తిబాబు,వడ్లాది రమేష్, గుండెపుడి లక్ష్మణరావు, హజరత్ హోస్ లక్ష్మయ్య, పులి బుజ్జి ఆత్మకూలి కాంతారావు, సోడి మల్లయ్య లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు విఆర్ పురంలో జరిగిన అఖిలపక్ష నాయకులు సమావేశం ఖండించింది.
ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు( మాజీ జెడ్పిటిసి ) ముత్యాల రామారావు, బుర్ర నరసింహారావు, బుర్ర నరేష్, ఆసంటి శ్రీను, శేఖర్, ఆది మరియు వైసిపి నాయకులు పెట్ట రాజు,, మేడం నరేష్, మెంతుల నాగరాజు, మెంతుల వెంకటనారాయణ, , మరియు జనసేన నాయకులు ముల్కల సాయి కృష్ణ, బాగుల ప్రమీల, బాగుల అంజన్ రావు, బిజెపి నాయకులు డివిఎస్ రమణారెడ్డి( డివిజన్ మాజీ అధ్యక్షులు/ కో కన్వీనర్ ) కారం ధరయ్య, సీనియర్ నాయకులు కడుపు వెంకటరమణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య, గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సొంది నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి బుర్ర కామేశ్వరి పాల్గొని ఈ సమావేశానికి జిల్లా మాజీ కార్యదర్శి పాయం వెంకయ్య అధ్యక్షతన వాయించరు.
ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ భూ ఉద్యమాలు ద్వారా ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని సిపిఎం చేసిన ప్రయత్నం బెరిసి కొట్టిందని తమ పార్టీ నాయకులు అనుసరిస్తున్న విధానల వలన ప్రజల్లో సిపిఎం పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆ వ్యతిరేకం తట్టుకోలేక ప్రజల తరఫున సిపిఎం యొక్క కృర్తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ముత్యాల రాంబాబు కుటుంబం పైన దాడి చేయడం వారి యొక్క దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.
రాజకీయాలలో నిత్యం ఇతరులపై అవినీతి ఆరోపణలు విమర్శలు చేస్తూ ప్రజల్ని రెచ్చగొట్టే సిపిఎం తన తప్పుల్ని ఎత్తిచూపితే సహించ అటువంటిది ఓపిక లేకపోవడం వారి యొక్క పతనానికి చివర రోజులని అఖిలపక్ష నాయకులు తెలిపారు. పోలీసులు అధికారులు దానికి పాల్పడ్డ వారిలో కొంతమంది హత్య నేర ఆరోపణలు హత్య నేర శిక్ష అనుభవించిన వారు ఉన్నారని వారి నేర ప్రవృత్తినిమండలప్రజలపైభ్రాంతులనుకలుపుతున్నార ని వారిని కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష కమిటీ నాయకులు చేశారు.
పోలవరం నిరసితుల భూములపై జండాలు గుచ్చినవారు వారిని ప్రోత్సహిస్తున్న వారు అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సబ్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు జరిపి రైతులకు న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ . GST.2.0 పై అవగాహన కార్యక్రమము.

**జనసముద్రంన్యూస్ అక్టోబర్ తేది 8**
అల్లూరిజిల్లా,చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి లో జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతీ సూచన మేరకు జీఎస్టీ 2.0 కార్యక్రమాన్ని కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి మాట్లాడుతూ GST 2.0 పై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ 2.0 వలన కొన్ని వస్తువుల శ్లాబ్ రేట్లు తగ్గించడం వల్ల వినియోగదారులకు సరైన ధరకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించారు.
మరియు ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు వి. ఈశ్వర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు సెప్టెంబర్ 22 .2025 .నుండి




అమలులోకి వచ్చాయి ఈ నూతన సంస్కరణల లక్ష్యం పన్నుల వ్యవస్థను సరళికృతం చేసి సామాన్య ప్రజలు, వ్యాపారులకు మేలు చేయడమనీ ఈ జీఎస్టీని నాలుగు పన్ను స్లాబులను రెండు ప్రాథమిక శ్లాబ్ లకు కుదించడం వీటిలో కీలకమైన మార్పు వచ్చిందని నూతన జీఎస్టీ సంస్కరణలతో ప్రజల పన్నుల భారం తగ్గి కొనుగోలు పెరిగింది అని తెలియజేశారు. అనంతరం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పై చింతపల్లి సంత( మార్కెట్లో) లో జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ 2.0 పై ఒక దేశం ఒకే పన్ను విధానము, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదాలతో అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మార్కెట్లో వచ్చిన ఎలాంటి వస్తువులకు జీఎస్టీ ఉంటుంది ఎలాంటి వస్తువులకు జీఎస్టీ ఉండదు అని ఈ జీఎస్టీ పైన అవగాహన తెలియపరుస్తూ షాపులో ఉన్న వస్తువులను దానిపైన అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ పాత్రుడు , కామర్స్ అధ్యాపకులు కె .రవీంద్రబాబు , పి.రామరాజు

# ఐదు పంచాయతీల ప్రజలకు ప్రమాదకరంగా మారిన చోద్యం-బొర్రంపేట ప్రధాన రహదారి.

- బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ,జెడ్పిహెచ్, ఇతర గ్రామాలపాఠశాల కూడ వెళ్లేప్రధాన రహదారి
- ప్రభుత్వములుమారిన రహదారులతీరుమారలేదు
- అధికారులు అప్రమత్తంఅయ్యి ప్రయాణికులకూ ప్రమాదాలు జరుగ కుండా చూడా

**కొయ్యూరుజనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది8**
అల్లూరిసీతారాజుజిల్లాకొయ్యూరుమండలం కొమ్మిక, కంఠారం,బాలారం,బకులూరు,ఆడకుల పంచాయతీ పరిధిలోగల దాదాపు యాభైకి పైగా గ్రామాల ప్రజలకు అనకాపల్లి జిల్లా,చోద్యం నుండి అల్లూరి జిల్లా బొర్రంపేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది.
ఎన్నో యేండ్లు గడుస్తున్న,నాయకులు మారుతున్న రహదారి పరిస్థితి దయనీయంగానే ఉందని ఆయా



గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ రహదారిలో కంఠారం నుండి కర్ణికపాలెం మధ్యగల రెండు కిలోమీటర్లు తప్ప మిగతా రోడ్డు అంతా పెద్ద పెద్ద గుంటలు,రోడ్డు మొత్తం బురదమయమేనని, అధికారులు,
ఈ రోడ్డులో ప్రయాణం నరకంగా ఉందని బొర్రంపేట,కొమ్మిక మీదుగా కొంగసింగి రోడ్డులో ప్రయాణించడానికైన ఆ రోడ్డు కూడా ఘోరంగా దెబ్బతిని ఉన్నదని, వర్షాకాలంలో ఈ రోడ్లపై ప్రయాణించడంప్రమాదకరమనిప్రజలుభయందోళన చెందుతున్నారు.
ఎన్ని సార్లు అభ్యర్థనలు చేసిన ఫలితం శూన్యమని అన్నారు.
అంతేకాక బాలారం జిల్లా పరిషత్ స్కూల్,అలాగే త్వరలో ప్రారంభం కాబోతున్న బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాల ఉన్నాయని,అప్పుడు ఇంకా ప్రయాణికులల సంఖ్య పెరుగుతుందని,కనుక ఆయా పంచాయతీల ప్రజల రహదారి కష్టాలు గుర్తించి,కోట్ల రూపాయలతో కట్టిన జిల్లా పరిషత్ స్కూల్ కి,ఏకలవ్య స్కూల్ కి వెళ్ళడానికి రహదారులు అవరోధం కాకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఒంటిమిట్ట ట్రైని ఎస్ఐగా ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 8:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట ట్రైనీ ఎస్ఐగా జి .ప్రణయ్ కుమార్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గత ఆరు నెలల కిందట ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శివప్రసాద్ బదిలీపై బ్రహ్మంగారిమఠంకు వెళ్లారు. ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న ఒంటిమిట్ట ఎస్సై పోస్ట్ కు ట్రైనీ ఎస్ఐని జిల్లా ఎస్పీ నియమించారు ట్రైన్ ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి చింతకొమ్మదిన్నె ట్రైన్ ఎస్ఐగా పనిచేస్తూ ఒంటిమిట్టకు బదిలీ అయ్యారు

# జిఎస్టీ సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమం.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది 8**
అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, గదబపాలెం పంచాయతీ పరిధిలోగల మల్లవరం గ్రామంలో, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. కె.సుధ మార్గదర్శకత్వంలో గుడ్ అండ్ సేవింగ్ సర్వీస్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామ ప్రజలకు జిఎస్టీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, అది దేశ అభివృద్ధికి మరియు పారదర్శక పన్ను వ్యవస్థ ద్వారా వినియోగదారులఆదాసాధనానికిఎలాదోహదపడుతుందో వివరించడం జరిగింది.




కార్యక్రమ సమయంలో అధ్యాపకులు జిఎస్టీ యొక్క ప్రయోజనాలు,నిజమైన బిల్లులను గుర్తించే విధానం,మరియు పన్నులను నిజాయితీగా చెల్లించాల్సిన అవసరం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా స్పందించారు.పరస్పర సంభాషణ ద్వారా వారు జిఎస్టీ చిన్న వ్యాపారాలను ఎలా ప్రోత్సహిస్తుందో,పన్ను ఎగవేతను ఎలా నివారిస్తుందో మరియు వస్తువులు,సేవలకు న్యాయమైన ధరలను ఎలా నిర్ధారిస్తుందో అనే విషయాలను గ్రామ ప్రజలు అర్థం చేసుకున్నారు.
ఫలితం (Outcome): ఈ ప్రచార కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల్లో GST పట్ల అవగాహన గణనీయంగా పెరిగింది.

# తమ కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించాలని
# ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి శుభలేఖ అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, అక్టోబర్ 8**
తన కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ని కోరుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుంటూరు లోని ఆమె పార్టీ ఆఫీసులో కలిసి శుభలేఖ ను అందజేశారు.

# కొయ్యూరు ప్రభుత్వ పాఠశాల ముందు చికెన్ కొట్టు తొలగించాలని
# పిఓకి ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లితండ్రులు

**కొయ్యూరు అక్టోబర్ 8 జనసముద్రంన్యూస్**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత నెలలో బస్సు ఎక్కే క్రమంలో వేచి ఉన్న విద్యార్థులను అసభ్య పదజాలంతో పిల్లల్ని ఇబ్బందికర ప్రవర్తన చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాజమాన్యం చికెన్ షాప్ తొలగించాలంటూ మండల రెవెన్యూ అధికారి వారికి కొయ్యూరు పోలీసు వారికి ఫిర్యాదు చేసి ఉన్నారు. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఐటీడీఏ పీవో గారికిరాజేంద్రపాలెం సర్పంచ్ పీట. సింహాచలం, ఎంపీటీసీ అంబటి నూకాలమ్మ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు దూరి గుణ, దూరి వెంకటలక్ష్మి, దిబ్బా శ్రావణి,గోకిరి భూలక్ష్మి,నర్సి కిరణ్ ఫిర్యాదు చేయగా తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటీడీఏ పీవో మండల రెవెన్యూ అధికారులకు ఏ టి డబ్ల్యూ ఓ గారికిఆదేశాలు ఇచ్చియున్నారు. రెవెన్యూ అధికారులు డి టి కుమారస్వామి, ఆర్ ఐ రాజన్న దొర, కొయ్యూరు వీఆర్వో స్వరూప్ కుమార్ ప్రదేశాన్ని సందర్శించి చికెన్ షాపు తొలగింపుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేశారు.







# గుండెపోటుతో యువకుడు మృతి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 8**
నారాయణపురం లో విషాదం గుండెపోటుకు గురై ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన ఎల్లారెడ్డిపేట మండలంలో చోటుచేసుకుంది. నారాయణపురం గ్రామానికి చెందిన 33 సంవత్సరాల యువకుడు కొద్దిసేపటి క్రితం గుండెపోటు రావడంతో స్థానిక హాస్పిటల్కు తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాన్ని స్వగ్రామమైన నారాయణపురంకు తీసుకెళ్లినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుళ్లిన స్థితిలో నేతన్న మృతదేహం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 8:-**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో చేనేత కార్మికుడు చనిపోయి ఇంట్లో కుళ్ళిన స్థితిలో ఉండటాన్ని పోలీసులు బుధవారం కనుగొన్నారు. మదనపల్లె వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు. కలకడ మండలం, నడిమిచర్లకు చెందిన సుంకారపు నడిపి రెడ్డప్ప కుమారుడు సుంకారపు రెడ్డి(45) గత కొన్నేళ్ళుగా మదనపల్లె లో ఉంటున్నాడు. నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లే ఔట్లో కూలి మగ్గాలు నేసి, భార్య జయమ్మ పిల్లల్ని పోషించు కునేవాడు. ఈ క్రమంలో భార్య జయమ్మ తిరుమలకు వెళ్లగా, మొలల వ్యాధి కారణంగా ఇంట్లోనే పూటుగా మద్యం తాగి ఆత్మహత్యచేసుకుని మృతి చెందినట్లు తెలస్తోంది. కుళ్ళి దుర్వాసన వస్తున్న మృతదేహాన్ని భార్య తిరుమల నుంచి వచ్చి చూసి, పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే తలుపులు తెరచి రెడ్డి కులేని స్థితిలో ఉండడాన్ని గుర్తించి పంచనామా అనంతరం పోస్ట్మార్టం కోసం స్థానిక జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



# గుంతల రోడ్డులో బస్సు కింద పడి విద్యార్థి దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 8:-**
మదనపల్లి మండలంలో బుధవారం ఉదయం గుంతల రోడ్డులో బైక్ అదుపుతప్పి విద్యార్థి ఆర్టీసీ బస్సు కింద పడ్డాడు. ఘటనలో విద్యార్థి అక్కడకక్కడే దుర్మరణం చెందాడు. విషాదకర ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు. నిమ్మనపల్లి మండలం, తవళం పంచాయతీ, కుమ్మరిపల్లికి చెందిన విద్యార్థి రంజిత్ కుమార్ (19) మదనపల్లికి బైకులో కళాశాలకు వస్తుండగా, ఆర్టీసీ బస్సుకు సైడ్ ఇవ్వబోయి అదుపుతప్పి గుంతల రోడ్డు కారణంగా బస్సు కింద పడగా బస్సు విద్యార్థి మీదకు దూసుకు పోయి చనిపోయాడని తెలిపారు.

# చెర్లోపల్లి సింగల్ విండో చైర్ పర్సన్ గా మాడ జయకృష్ణ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 8:**
ఒంటిమిట్ట మండల జనసేన పార్టీ నాయకులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ జనసేన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తున్న మా ప్రియమైన మాడ జయ కృష్ణకు జనసేన పార్టీ తరపున ఒంటిమిట్ట మండల చెర్లోపల్లి సింగల్ విండో చైర్ పర్సన్ గా ఎంపిక చేసిన శుభ సందర్భంగా జయకృష్ణకు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య వెల్లడించారు. జయ కృష్ణ నియామకానికి పూర్తిగా సహకరించిన రాజంపేట జనసేన పార్లమెంట్ పార్టీ సమన్వయకర్త శ్రీ అత్తికారి కృష్ణ కృషితో మున్ముందు కూటమి ప్రభుత్వంలోని పార్టీ ల పక్షా న చురుకుగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా వ్యవసాయ ఉన్నత అధికారి లక్కిరెడ్డిపల్లి లో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమము

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8**
లక్కిరెడ్డిపల్లి మండలందిన్నిపాడు యూనిట్ కృష్ణాపురం గ్రామంలో జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారి శివన్నారాయణ , మండల వ్యవసాయ అధికారి రాజకుమారి జిల్లా నుండి ఎన్ ఎఫ్ ఎఫ్ యశోద సమక్షంలో మామిడి తోట కే గంగిరెడ్డి వారి సొంత పొలం 4 ఎకరాల లో పల్సస్ మోడల్ ఫీల్డ్ విజిట్ చేయడం మరియు 1 ఎకరా ఎటిఎం మోడల్ విజిట్ చేసి అందులో ఆకుకూరలు కూరగాయలు కటింగ్ రావడం తో జెడిఎ మార్కెటింగ్ బాగా చేయాలి అన్ని చెప్పారు.




అలాగే వేరుశనగ ఫీల్డ్ విజిట్ చేసి మళ్ళీ క్రాప్ తియచ్చు అన్ని చెప్పారు.
ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి గంగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సి ఆర్ పి లు లు గణేష్ రమణ ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం" :- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8**
జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, నీటి కుంటలు, బోర్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు పిల్లలను వెళ్లనీయకూడదని హెచ్చరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పేకాట, కోడి పందాలు, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎక్కడైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల సహకారమే నేరాలను అరికట్టే అసలు బలం. "ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం అన్నారు

# కొత్తపల్లి ఆర్ అండ్ బి రోడ్డుకు మోక్షం..!
## నిధులు మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు..!

**జనసముద్రంన్యూస్,మాచర్ల, అక్టోబర్ 8 :**
పల్నాడు జిల్లా మాచర్ల నుంచి విజయపురిసౌత్ వయా కొత్తపల్లి, కొప్పునూరు, చింతలతండా గ్రామాలను కలుపుతూ పోయే ప్రధాన రహదారి విస్తరణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నిధుల మంజూరు చేస్తూ కూటమి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులో భాగంగా కొత్తపల్లి జంక్షన్ నుంచి విజయపురిసౌత్ వరకు దాదాపు 11 కిలో మీటర్లకు పైగా ఉండే ఈ రోడ్డుకు రూ. 5 కోట్ల నిధులు కేటాయించింది కూటమి ప్రభుత్వం. దీనిపై కొత్తపల్లి మీదగా పోయే గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ తల్లి ఊరేగింపు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి అక్టోబర్ .08.**
గుడివాడ పట్టణంలో జివిఆర్ . వీధిలో శ్రీ దేవి నవరాత్రులు ముగించుకొని అమ్మవారు ఊరేగింపు మన గుడివాడ అలాగే భీమడోలు వడ్లపట్ల గ్రామంలో అమ్మవారు ఊరేగింపు జనాలు తిలకించేలాగా అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు
ఈ అమ్మవారి సేవలో వర్తినేడి కపిరాజు వారి కుమారుడు వర్ధినేడి పవన్ కుమార్ నాయుడు అలాగే బిజెపి సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ పటేల్ మరియు బిజెపి మూర్తి హేమంత్ మణికంఠ స్వామి అనిల్ కుమార్ మనికంట అంజయ్య గణపతి అంజి సతీష్ రెడ్డి పాల్గొనడం జరిగింది

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అద్భుత అన్నదానం




**ముక్కా వారి పల్లె జన సముద్రం, న్యూస్ అక్టోబర్ 08**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపాన అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 08-10-2025 ప్రత్యేకమైన అద్భుత అన్నదానం మూడు పూటలా ప్రత్యేక అద్భుత అన్నదానం చేశారు శాశ్వత నిత్య అన్నదాన కార్యక్రమంలో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం వారాంతపు అన్నదాతలుగా నమోదు కాబడి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఒక భాగమై ప్రత్యేక అద్భుత అన్నదాన కార్యక్రమంజరిపించారు ఎంతో మంది వృద్ధులు దివ్యాంగులు బాలబాలికులు బాటషారులు ఆకలి తీర్చుకున్నారు
ఇలాగే అన్నదానం జరిపించదలచిన ప్రతి ఒక్కరు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు, పెళ్లిరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వారు ప్రత్యేకంగా కల్పిస్తున్నారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755,7893603901,8501005384,7382868619,9030068619,9440883354.

# లిక్కర్ స్కామ్ లోదొంగే దొంగ దొంగ అన్నచందంగా ఉంది
## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 8:**
ములకలచెరువు లిక్కర్ కేసులో రాష్ట్రస్థాయి ఎమ్మెల్యే స్థాయి ఇన్చార్జిల స్థాయి టీడీపీ నాయకుల ప్రమేయం ఉందంటూ సిగ్గు ఎగ్గులేని వైసిపి నాయకులు వీదినపడిగగ్గోలు పెడుతున్నారని ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విమర్శించారు.
ఒంటిమిట్టలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , 3500 కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్ లో అడ్డంగా బుక్కై ఊచలు లెక్కపెడుతున్న ఎంపీ,మాజీఎమ్మెల్యేలు,అధికారులనుసముదాయించే ందుకు ప్రజలను మభ్యపరిచేందుకు మొలకలచెరువు చీప్ లిక్కర్ సంఘటనను భూతద్దంలో చూపించి జగన్ రెడ్డి ప్రభుత్వం లో జరిగిన లిక్కర్స్ స్కామ్ ను చిన్నదిగా చూపించే ప్రయత్నం వైయస్సార పార్టీ చేస్తుందన్నారు. ఆ పార్టీ నాయకులు ఒక్కొక్క రకంగా రోజుకో విధంగా మాట్లాడుతూ కూ టమి పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. చీప్ లిక్కర్ తయారీలో తంబళ్లపల్లె ఇన్చార్జికి మరో వ్యక్తికి సంబంధం ఉన్న అంటూ వార్తలు రావడంతో టిడిపి అధిష్టానం ఇప్పటికే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అయినా కూడా సంబంధం లేని వ్యక్తులకు నాయకులకు మరకలు అంటించే ప్రయత్నంలో భాగంగా ఉమ్మడి కడప జిల్లాలో వైయస్సార్ పార్టీ నాయకులు సిగ్గు ఎగ్గు లేకుండా ప్రకటనలు చేస్తూ నీతి భాహ్యమైన ఆరో పణలతో తెగబడ్డారన్నారు.
లిక్కర్ స్కాం నిధులు అంతిమ లబ్ధిదారుకు అందాయనే ఆధారాలు సీట్ కు లభ్యమవ్వడంతో, గతంలో తమకు తొత్తులుగా, ఉన్న కొందరు నాయకుల సహకారంతో మొలకలచెరువు చీఫ్ లిక్కర్ సమస్యను వైయస్సార్ నాయకులేవెలుగులోనికి తీసుకురావడంజరిగిందన్నారు.
ఈ సమస్యలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వార్తలు వస్తున్నా వారి గురించి



మాట్లాడకుండాటిడిపి నాయకుల గురించి మాట్లాడం విడ్డూరం. నీతివంతమైన రాజకీయాలు వైయస్సార్ పార్టీ కనుక చేస్తూ ఉంటే, వెంటనే మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, ఐఏఎస్ అధికారులు, ఎందుకు 3,500 కోట్ల లిక్కర్స్ స్కాం లో కూరుకుపోయారు అనే విషయాన్ని ఆ పార్టీ బహిరంగంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట



- మిథున్ రెడ్డి అమెరికా వెళ్లేందుకు మార్గం సుగమం
- ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- సానుకూలంగా తీర్పు ఇచ్చిన ఏసీబీ న్యాయస్థానం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 8:-**
రాజ్యసభ సభ్యుడు మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో భారీ ఊరట లభించింది. న్యూయార్క్ పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. కొన్ని షరతులకు లోబడి ఆయన పాస్‌పోర్ట్‌ను తిరిగి జారీ చేయాలని ఆదేశిస్తూ బుధవారం కీలక తీర్పు వెలువరించింది.
ఏపీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి అరెస్టయిన సమయంలో మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సమర్పించాల్సి వచ్చింది. అప్పటి నుంచి అది కోర్టు ఆధీనంలోనే ఉంది. అయితే, తాను అత్యవసరంగా న్యూయార్క్ వెళ్లాల్సి ఉన్నందున పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని అభ్యర్థిస్తూ ఆయన ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, మిథున్ రెడ్డి వాదనలతో ఏకీభవించింది. ఆయన విదేశీ పర్యటనకు అనుమతిస్తూ, పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ముందు తప్పనిసరిగా కోర్టు అనుమతి తీసుకోవాలని, దర్యాప్తు సంస్థల విచారణకు పూర్తిగా సహకరించాలని స్పష్టమైన షరతులు విధించినట్టు తెలుస్తోంది.
కోర్టు ఆదేశాలతో మిథున్ రెడ్డి తన అమెరికా పర్యటనకు మార్గం సుగమమైంది. త్వరలో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే భారత ప్రతినిధుల బృందంలో మిథున్ రెడ్డి కూడా ఉన్నారు.

# నిజాయితీ నిబద్ధతకు నిలువుటద్దం ఏ ,ఎస్, ఐ రమేష్.

-అవినీతి రహితంగా పనిచేసిన ఏఎస్ఐ.
-ఫిర్యాదు దారులును గౌరవించిన ఘనత ఏయస్ఐ దే.
-వజ్రకరూరు మండలానికి బదిలీ అయిన ఏఎస్ఐ.. -
ఏఎస్ఐ రమేష్ కు ఘనంగా సన్మానం..

**కుందుర్పి, అక్టోబర్,8, జనసముద్రం న్యూస్**
మండల కేంద్రమైన కుందుర్పిలో పోలీస్ స్టేషన్లో గత మూడు నెలలుగా విధి నిర్వహణలో అంకితభావంతో నీజాయితీ ,నిబద్ధతకు నిలువుటద్దం గా ఏయస్ఐ , రమేష్ పనిచేశారని, ఆయన ప్రజలకు చేరవేసిన సేవలును టిడిపి నాయకుడు, నాగేంద్ర
ఈ సందర్భంగా ప్రశంసించారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది, ఎస్సై నగేష్ లు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు , ఏ ఎస్ ఐ రమేష్ పూలమాలవేసి, దుశాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ నుండి గుంతకల్ నియోజకవర్గంలోని వజ్రకరూరు పోలీస్ స్టేషన్ కు రమేష్ బదిలీ అయ్యారన్నారు ఆయన గత మూడు నెలలుగా విదులు నిర్వర్తించారన్నారు. కానీ విధినిర్వహణలో ఏ ఉద్యోగులకు అయిన బదిలీ కావడం సహజమే అన్నారు. ఆయన ఫిర్యాదు దారులు పట్ల గౌరవ మర్యాదలుతో నడుచుకొన్న ఘనత చెల్లు అన్నారు.
ఆయన విధి నిర్వహణలో ఎలాంటి అవినీతికి చోటు లేకుండా నిష్కలంకుడీగా పని చేసారన్నారు. స్టేషన్ న్యాయం కోసం ఆశ్రయించి ప్రజలకు సమస్యలు పరిష్కరించేలా, వారికి రక్షణ కల్పించే దిశగా పనిచేశారు అని గుర్తు చేశారు. అయన తక్కువ కాలంలోనే మంచి పోలీసు అధికారిగా ప్రజలకు దగ్గర ప్రజలను మన్నలు పొందేలా గుర్తింపు పొందరన్నారు. పోలీసు వృత్తి ని కత్తిమిద సాముల వున్న కాపాడుతు విధి నిర్వహణలో ముందుకు.



కొన సాగుతున్నారన్నారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో వున్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

# ఐటిడిఎ పివో తిరుమణి శ్రీ పూజను సన్మానించిన వైసిపి నేతలు.
## పివోదృష్టికిమండలకేంద్రప్రధాన సమస్యలువిన్నవించిన ఎంపీపీరమేష్.



**కొయ్యూరుజనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది 8**
అల్లూరిజిల్లారాజేంద్రపాలెం కొయ్యుర మండలంలో బుధవారం(నిన్న)మండల కేంద్రానికి విచ్చేసిన పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజను ఎంపీపీ బడుగు రమేష్ బాబు కలిసి మండల కేంద్రంలోని ప్రధాన సమస్యలను విన్నవించి
పరిష్కరించాలని కోరారు.
ముఖ్యంగా కాకరపాడు హైవే నుండి కొయ్యూరు వరకు 5కి.మీ. మేర రోడ్డు విస్తరణ చేయాలని,ఈ మధ్యలో గల రెండు వంతెనలను ఆధునికరించాలని, రాజేంద్రపాలెంనుండిశనివారపుపాడు ఆయకట్టు ప్రాంతానికిఅలాగే స్మశానవాటికకు వెళ్లేందుకు అవసర మైన రాజేంద్రపాలెం కాలువ వద్ద వంతెన నిర్మించాలని,
మంపపంచాయతీకేంద్రం నుండి,గొడుగులమ్మబంద గ్రామానికి 6కి.మీ.మేర రహ దారిని తప్ప కుండా నిర్మించాలని,కొయ్యూరు గ్రామంలో 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మించాలని,అలాగే పలు గ్రామాలలో తాగునీరు,సాగునీరు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని విన్నవించారు.దీనిపై పివో తిరుమణి శ్రీ పూజ సానుకూలంగా స్పందించినట్టు ఎంపీపీ వివరించారు.ఈ కార్యక్రమం భాగంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, చీడిపాలెం సర్పంచ్ నత్తూరి సోమన్న దొర, వైసిపి నేతలు గోకిరి చిన్నారావు,కోడా రాజబాబు తదితరులు కలిసి పివో తిరుమణి శ్రీ పూజను దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# వైభవంగా ధ్వజస్తంభ నిర్మాణ భూమి పూజ



**జనసముద్రం న్యూస్ ,కోహెడ, అక్టోబర్ 8 :(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ నిర్మాణ నిమిత్తం శంకుస్థాపన పూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్యుల మఠం సికింద్రాబాద్ లోని నిర్వాహకులు అన్ని కృష్ణన్ గురుస్వామి ఆధ్వర్యంలో , స్థానిక పురోహితులు కోహెడ ప్రసాదరావు శర్మ పూజాదికాలు నిర్వహించారు.మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బొబ్బల మోహన్ రెడ్డి దంపతులు దాతలుగా ధ్వజస్తంభ నిర్మాణ వ్యయం సుమారు మూడున్నర లక్షల రూపాయలను గురు స్వామి సమక్షములో అందజేశారు.
ఈ కార్యక్రమానికి దాతలైన బొబ్బుల మోహన్ రెడ్డి దంపతులతో ఈ శంకుస్థాపన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, యంత్ర పూజ, శిలాన్యాసం పూజలు నిర్వహించారు. సుమారు మూడున్నర లక్షల వ్యయం తో సిమెంట్ కాంక్రీట్ ద్వారా ధ్వజస్తంభాన్ని నిర్మిస్తున్నారు. శిలాన్యాస కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ నిర్మాణ ట్రస్టీ సభ్యులు, మహిళలు గ్రామస్తులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు .అయ్యప్ప స్వామి శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.

# అంధకారంలో పాపిరెడ్డి పల్లె



**ఓబులవారిపల్లి**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 08**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లిమండలంపెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె ప్రధానగ్రామంలో ప్రభుత్వ పాఠశాల ముందర, చాకలి వీధిలోను, ఎక్కంటీ .సుబ్బయ్య వీధిలోను, చల్లా వారి వీధిలోను, మూరి .వెంకట్ రెడ్డి వీధిలోను, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వీధిలోను, గాండ్ల వారి వీధి, నారు. వెంకటరత్నమ్మ వీధిలోను, వీధిలైట్లు వెలగడం ఎక్కడ కనిపించక అన్ని వీధులు అంధకారంలో ఉండగా వర్షానికి గ్రామ చివరన ఒంటరి మహిళ బల్లాపురం రామలక్ష్మ ఇంటి ముందర పాములు సంచరించడం వీధిలైట్లు వెలిగించే నాధుడు ఎవరయ్యా మహాప్రభు అంటున్న గ్రామంలోని మహిళలు. సంబంధిత అధికారులు వీధులను అంధకారము నుండి వెలుతురు చూపిస్తారని వీధిలైట్లు వెలిగిస్తారని కోరుతున్నారు